

బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వచ్చిన సినీ కార్మికులు

## ఎల్ ఆర్ఎస్ ఫీజు కోసమని పైసలు వసూలు

### వ్యక్తిపై సినీ కార్మికుల ఫిర్యాదు

బంజారాహిల్స్, ఏప్రిల్ 16 : ఎల్ఆర్ఎస్ ఫీజు కోసం అంటూ తమ వద్ద నుంచి లక్షలాది రూపాయలు తీసుకుని ముఖం చాటేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలంటూ తెలుగు సినీ టీవీ ప్రొడక్షన్, సెట్ అసిస్టెంట్స్ యూనియన్ నేతలు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. బంజారాహిల్స్ రోడ్ నెం 2లోని ఇందిరానగర్‌లోని తెలుగు సినీ టీవీ ప్రొడక్షన్, సెట్ అసిస్టెంట్స్ యూనియన్ సభ్యుల కోసం 2020లో అప్పటి కార్యవర్గం ఆధ్వర్యంలో స్థలాన్ని కొనుగోలు చేసింది. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలంలోని ఈ స్థలాన్ని ప్లాట్లుగా విభజించి 175 మందికి పంపిణీ చేసింది. కాగా ప్లాట్లను క్రమబద్ధీకరణ చేయించుకోవాలని ఎల్ఆర్ఎస్ ఫీజుగా ఒక్కొక్కరూ రూ.25వేలు చెల్లించాల్సి ఉంటుందని గోపీనాథ్ గౌడ్ అనే వ్యక్తి మున్సిపల్ అధికారిగా ఉన్న యూనియన్ సభ్యులకు చెప్పారు. అతడి మాటలు నమ్మించి సభ్యులు ఒక్కో ప్లాట్‌కు రూ.25వేల చొప్పున మొత్తం రూ.36లక్షలు చెల్లించారు. అయితే నెలలు గడిచినా ఎల్ఆర్ఎస్ కాకపోవడంతో పాటు ఎలాంటి సమాచారం రాకపోవడంతో పాటు ఇటీవల నోటీసులు వచ్చాయి. దీంతో తాము గతంలోనే రూ.25వేల చొప్పున చెల్లించామని సభ్యులు తెలిపారు. వారిపేర్ల మీద కేవలం రూ.1000 చొప్పున మాత్రమే చెల్లించినట్లు తేలింది. దీంతో తాము మోసపోయినట్లు గుర్తించిన యూనియన్ సభ్యులు బుధవారం అధ్యక్షుడు వెంకటకృష్ణ, ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## కోర్టుకు కొండా సురేఖ గైర్హాజరు

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, ఏప్రిల్ 16 (నమస్తే తెలంగాణ) : జిల్లా కోర్టు ఆదేశాల మేరకు సినీనటుడు అక్కినేని నాగార్జున దాఖలు చేసిన పరువు నష్టం క్రిమినల్ కేసు విచారణను ప్రజాప్రతినిధుల కోర్టు గురువారం విచారణ చేపట్టింది. ఈ కేసులో నిందితురాలిగా ఉన్న మంత్రి కొండా సురేఖ కోర్టుకు హాజరు కాకపోవడంతో ఆమె తరపు న్యాయవాది గైర్హాజరు పిటీషన్ దాఖలు చేశారు. పిటీషన్‌ను కోర్టు అంగీకరించి కేసు విచారణను ఈ నెల 23కు వాయిదా వేసింది. తనపై అక్కినేని తప్పుడు కేసు నమోదైందని ప్రజాప్రతినిధుల కోర్టు ఉత్తర్వులను సవాలు చేస్తూ కొండా సురేఖ జిల్లాకోర్టులో రివిజన్ పిటీషన్ దాఖలు చేయగా, సదరు పిటీషన్‌ను కొట్టివేస్తూ జిల్లా కోర్టు సంచలన తీర్పు వెల్లడించిన విషయం విధితమే. ప్రజాప్రతినిధుల కోర్టుకు కేసు నమోదు చేసే అర్హత ఉందని, కేసు విచారణ చేపడితేగాని నిజానిజాలు తెలుస్తాయని జిల్లా కోర్టు పేర్కొంది. ఆమె చేసిన అనుచిత వ్యాఖ్యల గురించి కోర్టుకు సమర్పించిన సాక్షాధారాలైన వీడియో, ఆడియా క్లిప్పింగులతో పాటు, ప్రముఖ పత్రికల్లో వచ్చిన వార్తా కథనాలపై విచారణ చేపట్టనుంది. అదేవిధంగా కేటీఆర్ కూడా ఆమెపై దాఖలు చేసిన పరువు నష్టం క్రిమినల్ కేసు విచారణ కొనసాగుతున్నది.

## రోడ్డు ప్రమాదంలో గర్భిణి మృతి

మాదాపూర్, ఏప్రిల్ 16: ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరిని వాటర్ ట్యాంకర్ ఢీ కొట్టడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న గర్భిణి మహిళ అక్కడికక్కడే మృతి చెందగా మరో వ్యక్తి గాయాలయ్యాయి. ఈ సంఘటన బుధవారం బాపురి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై రాఘవేంద్ర గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... మాదాపూర్ కు చెందిన శ్రీనివాస్ (40) వాటర్ సప్లై చేసేందుకు నిర్లక్ష్యంతో వాటర్ ట్యాంకర్ ను వేగంగా నడుపుతున్నాడు. పర్వత్ నగర్ లో నివాసం ఉంటున్న మనీష్ కుమారి(24) అదే మార్గం లో ద్విచక్ర వాహనం పై దవాఖానకు వెళ్తుండగా వాటర్ ట్యాంకర్ వెనకాల నుంచి వచ్చి ఢీ కొట్టింది. దీంతో మనీష్‌కుమారి అక్కడికక్కడే మృతి చెందగా ద్విచక్ర వాహనాన్ని నడుపుతున్న వ్యక్తి కి గాయాలయ్యాయి. దీంతో పోలీసులు ట్యాంకర్ డ్రైవర్‌ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసుకొని డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నారు.

# వాట్సాప్ గ్రూప్ ద్వారా ట్రాప్!

### అరకోటి లూటీ చేసిన మోసగాళ్లు

సిటీబ్యూరో, ఏప్రిల్19(నమస్తే తెలంగాణ): కమ్యూనిటీ గ్రూప్స్‌లోని వాట్సాప్ ద్వారా ఒక మహిళకు తక్కువ వడ్డీకి లోన్ ఇస్తామంటూ ఆశచూపి ఆమె దగ్గర నుంచి అరకోటి కొట్టేశారంటూ హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు అందింది. సికింద్రాబాద్‌కు చెందిన 59 ఏళ్ల మహిళకు ఒక కమ్యూనిటీకి చెందిన వాట్సాప్ గ్రూప్‌లో అర్హతను బట్టి కేవలం రెండు గంటల్లో అతి తక్కువ వడ్డీకి రూ.15లక్షల లోన్ మంజూరు చేస్తామంటూ మెసేజ్ వచ్చింది. ఆ మెసేజ్ మహాలక్ష్మి ఫైనాన్స్ నుండి వచ్చినట్లుగా కాంటాక్ట్ నంబర్ కూడా ఉండడంతో వివరాల కోసం ఆ మహిళ సదరు నంబర్‌లో సంప్రదించారు. తన సిబిల్ స్కోర్ రుణానికి అర్హత పొందేందుకు చాలా తక్కువగా ఉందని బాధితురాలికి ఫోన్‌నెంబర్‌లో కాంటాక్ట్ అయిన వ్యక్తి చెప్పాడు. అంతేకాకుండా గురుకృపా ట్రేడర్స్ పేరుతో యూపీఐ స్కానర్‌ను పంపుతున్నానని , కొంత మొత్తం చెల్లిస్తే సిబిల్ క్లియర్ చేసి రుణం మంజూరు చేస్తామని చెప్పారు. ఈ డబ్బులు లోన్‌తో పాటు తిరిగి ఇస్తామని నమ్మించాడు. దీన్ని నమ్మి బాధితురాలు డబ్బులు చెల్లించింది. ఆ తర్వాత మోసగాడు బాధితురాలి ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, చెక్ లీఫ్ ల ఫొటోలను షేర్ చేయాలని సూచించగా ఆమె తనకు వచ్చిన నెంబర్‌కు అవన్నీ పంపారు. ఈ విషయాన్ని తన సోదరుడికి చెప్పడంతో షేర్ చేసిన ఫొటోలను తీసేయాలంటూ ఆయన సలహా ఇచ్చాడు. తర్వాత మళ్లీ సైబర్ మోసగాడు ఫోన్ చేసి లోన్ ప్రాసెస్‌లో ఉందని, అయితే బాధితురాలు ఫొటోలను ఎందుకు తీసేశారని అడిగాడు. ఈ ప్రక్రియలో కొంత పెనాల్టీ పడుతుందని అది చెల్లించాలంటూ మరొక యూపీఐ స్కానర్ పంపించగా బాధితురాలు డబ్బులు చెల్లించారు. బాధితురాలి ఎస్‌బిఐ బ్యాంక్ స్టేట్‌మెంట్‌లో బ్యాలెన్స్ సరిపోలేదని, మరో జరిమానా విధించిందని, అది కూడా చెల్లించిందని తాను ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రతిసారీ మోసగాళ్లు కొత్త సమస్యలను క్లెయిమ్ చేసి మరిన్ని పెనాల్టీలు వేయడంతో తన ఖాతాలో తగినంత డబ్బులు లేకపోవడంతో , పేమెంట్స్ చేయడానికి స్నేహితులు మరియు కుటుంబ సభ్యుల నుండి డబ్బు తీసుకున్నాడు. సైబర్‌నేరగాళ్లు బాధితురాలికి తర్వాత మొత్తం అందినట్లు ధృవీకరించి సాక్ష్యంగా స్క్రీన్‌షాట్‌లను తేదీ లేదా సమయం లేకుండా పంపారు. లోన్ విడుదల చేసేందుకు హెడ్ ఆఫీస్ త్వరలో బాధితురాలిని సంప్రదిస్తుందని పేర్కొంటూ వారు ఆమెకు వాట్సాప్‌లో మెసేజ్ చేశారు. కొంత సమయం తర్వాత మరిన్ని డబ్బులు కావాలని లేకపోతే లోన్ ఆగిపోతుందని బెదిరించారు. అప్పటికే బాధితురాలి ఎస్‌బిఐ ఖాతా నుండి 25 ఆన్‌లైన్ యూపీఐ లావాదేవీల ద్వారా నేరగాళ్లకు రూ.44, 83,000 ముట్టాయి. లోన్ అమౌంట్‌తో పాటు బాధితురాలు కట్టిన పెనాల్టీలు కూడా తిరిగి ఇస్తామని, మరిన్ని డబ్బులు ఇవ్వమనడంతో ఆమె ఒప్పుకోలేదు. దీంతో వారు స్పందించడం మానేశారు. తాను మోసపోయానని గ్రహించిన బాధితురాలు సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పేరున్న సంస్థల పేరును వాడేస్తున్న సైబర్‌ఛీటర్స్

### బాధితులు నిజమని నమ్మి మోసపోతున్న వైనం

సిటీబ్యూరో, ఏప్రిల్ 16 (నమస్తే తెలంగాణ): పేరున్న ట్రేడింగ్ కంపెనీల పేరుతో సైబర్‌నేరగాళ్లు నెట్టింట అమాకులకు వలేస్తున్నారు. కొందరు అవగాహనతో మరికొందరు పేరున్న కంపెనే కదా మంచి లాభాలొస్తాయంటున్నారని ఆశతో నేరగాళ్ల వలలో చిక్కుకుంటున్నారు. ఆయా సంస్థల పేరుతో ముందు, వెనుకాల కొత్త అక్షరాలనుకలిపి వెబ్‌సైట్లు, యాప్‌లు తయారు చేస్తూ బోల్తా కొట్టిస్తున్నారు. షేర్ మార్కెట్‌లో మేం చెప్పినట్లు చేస్తే 20 నుంచి 30 శాతం లాభాలు పొందవచ్చంటూ నమ్మిస్తూ ఆశ పెడుతున్నారు. ఒకేసారి 30 శాతం వరకు లాభాలు అనగానే అత్యాశకుపోతున్న బాధితులు సైబర్‌నేరగాళ్లు చెబుతున్నది ఎంత వరకు నిజం అనేది కనీసం చూసుకోలేకపోతున్నారు. గుడ్డిగా నమ్ముతూ సైబర్‌నేరగాళ్లు పంపించే లింక్‌లతో యాప్‌లు క్లిక్ చేసి వాటిలోనే ట్రేడింగ్ చేస్తున్నారు. అయితే సైబర్‌నేరగాళ్లు చెప్పినట్లు నేరుగా ఆయా సంస్థల బ్యాంకు ఖాతాలలోకి డబ్బు పంపించకుండా, నేరగాళ్లు సూచించే ఖాతాలలోకి డబ్బును డిపాజిట్ చేస్తున్నారు. ఒకే ఖాతాలోకి బాధితుడు డబ్బు డిపాజిట్ చేయకుండా పలు ఖాతాలలోకి డబ్బును బాధితుల నుంచే డిపాజిట్ చేయిస్తున్నారు. ఫోన్ చేసిన వారెవరు, ఏ బ్యాంకు నుంచి, ఆ సంస్థకున్న అర్హత ఏంటీ, వాళ్లు చెప్పేది ఎంత వరకు నిజం, ట్రేడింగ్‌లలో 30 శాతం వరకు లాభాలొస్తాయా? అనే కనీస ఆలోచన లేకుండా చాల మంది గుడ్డిగా సైబర్‌నేరగాళ్లు చెప్పే విషయాలు నమ్ముతూ మోసపోతున్నారు.

## నా భర్త ప్రతిష్టను దెబ్బ తీశారు

### సోమాజిగూడ కార్పొరేటర్ పోలీసులకు ఫిర్యాదు

వెంగళరావునగర్, ఏప్రిల్ 16 : తన భర్త ప్రతిష్టను దెబ్బతీసేందుకు కుట్రపన్నిన వ్యక్తిపై సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీత మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. రంజాన్ మాసంలో నియోజకవర్గంలోని పలు మసీదులకు ప్రభుత్వం రూ.లక్ష మంజూరు చేసింది. ఆ డబ్బును మసీదు కమిటీలకు అప్పగించారు. సోమాజిగూడ ప్రాంతంలో ఎన్నికల కోడ్ కారణంగా రెండ్రోజుల తర్వాత ఆ డబ్బు మంజూరైంది. ఈ నేపథ్యంలో ఖాజా అలీముద్దీన్ అనే వ్యక్తి సోమాజిగూడ కార్పొరేటర్ భర్త శ్రీనివాస్ యాదవ్‌కు ఫోన్ చేశాడు ప్రభుత్వం నుంచి మసీదు కు వచ్చిన డబ్బు గురించి ఆరా తీశాడు. అతను అడిగిన ప్రశ్నలకు కార్పొరేటర్ భర్త శ్రీనివాస్ సమాధానం ఇచ్చారు. అయినా దురుద్దేశంతో ఖాజా అలీముద్దీన్ సోషల్ మీడియాలో ఫోన్ సంభాషణను వైరల్ చేశాడు. దాంతో సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీత పోలీసులకు ఫిర్యాదు చేశారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు

## ఆర్‌పీసీసీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

సిటీబ్యూరో, ఏప్రిల్ 16 (నమస్తే తెలంగాణ): రాచకొండ పోలీస్ కోఆపిరేటవ్ క్రెడిట్ సొసైటీ(ఆర్‌పీసీసీఎస్) 2025 క్యాలెండర్‌ను బుధవారం రాచకొండ పోలీస్ కమిషనర్, ఆర్‌పీసీసీఎస్ అధ్యక్షులు కమిషనర్ సుధీర్‌బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌పీసీసీఎస్ 2024-25 ఆడిట్‌ను త్వరగా పూర్తి చేయించి, సభ్యులకు రావాల్సిన బెనిఫిట్స్‌ను అందివ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు శివకుమార్(అదనపు డీసీపీ), కోశాధికారి బాలరాజ్, డైరెక్టర్లు సంగి వలరాజు, రవీందర్‌రెడ్డి, సువర్ణ, లక్ష్మి ప్రసన్న, సొసైటీ అకౌంట్స్ అఫీసర్ ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు కొనసాగిన మోటార్ ఫ్రీ టాప్ డ్రైవ్

సిటీబ్యూరో, ఏప్రిల్ 16 ( నమస్తే తెలంగాణ): మోటార్ ఫ్రీ టాప్ డ్రైవ్ రెండో రోజూ కొనసాగింది. అందులో భాగంగా జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ఓ అండ్ ఎం డివిజన్ 6, ఎస్ ఆర్ నగర్ లోని మధురానగర్ పరిసర ప్రాంతాల్లో బుధవారం పర్యటించారు. ఎస్ ఆర్ నగర్, మధురానగర్‌లో ముఖ్యంగా హాస్టళ్లు, వాణిజ్య సముదాయాలు ఉన్న ప్రాంతంలో లో- ప్రెషర్ తలెత్తుతున్న ప్రాంతాలలో ఇంటింటికి వెళ్లి తనిఖీలు చేశారు. కొందమంది వినియోగదారుల ఇండ్లలో అక్రమంగా మోటార్లు వినియోగిస్తూ పట్టబడగా వారి మోటార్లను సీజ్ చేసి పెనాల్టీ విధించారు. ఈ డ్రైవ్ ఎస్ ఆర్ నగర్ ప్రాంతంలో వారం పాటు ప్రతి రోజూ వాటర్ సప్లై సమయంలో తనిఖీ చేసి మోటార్లు వినియోగించకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఈ డ్రైవ్ మరో 60 రోజుల వరకు నగరం అంతా కొనసాగుతుందని మోటార్లు బిగించి పట్టుబడితే మోటార్లు సీజ్ చేస్తారని, రెండో సారి కొనసాగిస్తే రూ.5 వేలు జరిమానా విధించి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నీటి సరఫరాలో ఏవైనా ఇతర సమస్యలు తలెత్తినా దగ్గర్లోని సంబంధిత మేనేజర్, డీజీఎం, జీఎం అధికారులను సంప్రదించాలి.



వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

## బెంగుళూరు కేంద్రంగా నగరంలో డ్రగ్స్ అమ్మకాలు

### మత్తు పదార్థాలు పట్టివేత.. ఇద్దరు అరెస్ట్

సిటీబ్యూరో, ఏప్రిల్ 16 (నమస్తే తెలంగాణ): బెంగుళూరు కేంద్రంగా నగరంలో డ్రగ్స్ విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఆబ్కారీ ఎస్‌టీఎఫ్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు బుధవారం నాంపల్లిలోని ఆబ్కారీ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆబ్కారీ జాయింట్ కమిషనర్ ఖురేషీ, ఎస్‌టీఎఫ్ ఈఎస్ ప్రదీప్‌రావులు కేసు వివరాలను వెల్లడించారు. ప్రతిష్‌భట్ బెంగుళూరు నుంచి మత్తు పదార్థాలు తీసుకువచ్చి నగరంలోని జైసూర్యకు అందచేస్తాడు. దీంతో జైసూర్య తక్కువ ధరకు కొనుగోలు చేసిన డ్రగ్స్‌ను నగరంలోని వినియోగదారులకు అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నాడు. ఈ క్రమంలోనే బుధవారం పలు రకాల మత్తు పదార్థాలతో కారులో ప్రతిష్‌భట్ సికింద్రాబాద్ రైల్వేసేషన్ ప్రాంతానికి చేరుకోగా వాటిని తీసుకునేందుకు జై సూర్య అనే వ్యక్తి ద్విచక్రవాహనంపై అక్కడకు చేరుకున్నాడు. ప్రతిష్‌భట్ నుంచి జైసూర్య డ్రగ్స్‌ను తీసుకుంటుండగా సమాచారం అందుకుని ఎస్‌టీఎఫ్ ఎస్ఐ సంధ్య తన బృందంతో కలిసి నిందితులపై దాడులు జరిపారు. ఈ దాడుల్లో ప్రతిష్‌భట్‌తో పాటు జైసూర్యను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.40 లక్షల విలువైన 500 గ్రాముల ఓజీ కుష్, కిలో గంజాయి, 6గ్రాముల చరస్, 4.38గ్రాముల హషీష్ సింథాటిక్ మత్తు పదార్థాలతో పాటు స్కోడా కారు, సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకుని, సీజ్ చేశారు. ఈ సమావేశంలో ఆబ్కారీ జాయింట్ కమిషనర్ ఖరేషితోపాటు ఎస్‌టీఎఫ్ టీమ్-బి అధిపతి ప్రదీప్‌రావు, సీఐ బిక్షారెడ్డి, ఎస్సైలు సంధ్య, బాలరాజుల తదితరులు పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న సీఐ చంద్రశేఖర్

## ఒడిషా కేంద్రంగా నగరానికి గంజాయి సరఫరా

### ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

### రూ. 4.50 లక్షల గంజాయి పట్టివేత

సిటీబ్యూరో, ఏప్రిల్ 16 (నమస్తే తెలంగాణ): ఒడిషా కేంద్రంగా నగరానికి గంజాయి సరఫరా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు అరెస్టు చేశారు. హైదరాబాద్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ చంద్రశేఖర్ గౌడ్ కథనం ప్రకారం.. ఒడిషాలోని మల్కాన్‌గిరి జిల్లాకు చెందిన రాజాసరియా, మనోజ్ కుమార్‌లు స్థానికంగా గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి నగరంలోని సికింద్రాబాద్‌కు చెందిన హమీద్ అనే వ్యక్తికి సరఫరా చేస్తారు. ఈ క్రమంలోనే బుధవారం ఉదయం ఒరిస్సా నుంచి గంజాయి తీసుకుని వచ్చిన రాజసరియా, మనోజ్‌కుమార్‌లు నాంపల్లిలో హమీద్ అనే వ్యక్తికి ఇచ్చేందుకు నిరీక్షిస్తున్నారు. సమాచారం అందుకున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ చంద్రశేఖర్ తన బృందంతో కలిసి నిందితులిద్దరినీ అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.4.50 లక్షల విలువ చేసే 8.44 కిలోల గంజాయి, రెండు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. కాగా గంజాయి తీసుకునేందుకు వచ్చిన హమీద్ ఎక్సైజ్ పోలీసుల దాడులు చేయగా అక్కడి నుంచి పరారయ్యాడు. దీంతో హమీద్‌పై కూడా కేసు నమోదు చేసి అతడి కోసం గాలిస్తున్నారు.

## చేసిన అప్పులను కట్టేందుకు..

### భార్య మెడలో గొలుసు పోయిందని నాటకం

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 16: ఓ ఇంట్లో పనిచేస్తున్న వాచ్‌మెన్ తన భార్య మెడలో బంగారు గొలుసును దొంగిలించి... పోలీసులకు చిక్కి.. చివరకు కటకటాల పాలైన సంఘటన కెపిహెచ్బి కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. డిఐ రవి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా వల్లూరు గ్రామానికి చెందిన ముక్కెర భాగ్యమ్మ (45), ఆంజనేయులు దంపతులు. కేపీహెచ్‌బీ కాలనీ వసంత నగర్ కాలనీలో ఓ రిటైర్డ్ ఉద్యోగి ఇంట్లో వాచ్‌మెన్ గా పనిచేస్తున్నారు. ఆంజనేయులు ఇటీవల ఒక వ్యక్తి వద్ద 30 వేల అప్పు చేశాడు. ఈ అప్పును తీర్చేందుకు మంగళవారం అర్ధరాత్రి తన భార్య భాగ్యమ్మ మెడలోని రెండు తులాల బంగారు గొలుసును ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని.. వారే గొలుసును తీసి దాసిపెట్టారు. మరుసటి రోజు ఇంటి ఓనర్ తో పాటు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేయగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఇంటి ఓనర్ మంచితనాన్ని అలుసుగా చేసుకొని తన ఇంట్లోనే దొంగతనం జరిగింది కాబట్టి ఇంటి ఓనరే భయపడి రెండు తులాల బంగారు గొలుసు ఇస్తాడని భర్త ఆంజనేయులు పథకం వేశాడు. భార్యాభర్తలు ఇద్దరు కలిసి గొలుసుపోయినట్టు నాటక మాడారు. తీరా విచారిస్తే ఆ గొలుసును అమ్మినట్టు పోలీసులు నిర్ధారించారు. అమ్మిన గొలుసును స్వాధీనం చేసుకొని భర్త ఆంజనేయులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## హుక్కా సెంటర్ పై పోలీసుల దాడి

### ఇద్దరు నిర్వాహకులపై కేసు నమోదు

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 16: నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న హుక్కా సెంటర్ పై పోలీసులు దాడి చేసి ఇద్దరు నిర్వాహకులపై కేసు నమోదు చేసిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుండ్ల పోచంపల్లి మేడ్చల్ మెయిన్ రోడ్ సమీపంలో స్కై లైన్ కేఫ్ లో నిబంధనలకు విరుద్ధంగా హుక్కా నిర్వహిస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు పోలీసులు దాడి చేశారు.. హుక్కా అమ్మకాలు చేపడుతున్న ఎర్రోళ్ల శ్రీధర్, కడమంచి మహేష్‌లను అదుపులో తీసుకొని విచారించారు. వారి వద్ద కుక్క పార్ట్ 8, అల్ఫాయిజ్ గ్రాఫ్ హుక్కా ఫ్లేవర్ – 8 ప్యాకెట్లు, 10 ప్యాకెట్లు అల్ఫాయిజ్ వాటర్ మిలన్ ఫ్లేవర్, 10 ప్యాకెట్ల స్ప్రింగ్ వాటర్, 8 హుక్కా ఫ్లవర్స్ బిగ్ బాక్సెస్, ఒకటి బిల్లింగ్ మిషన్ సీజ్ చేసి నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సినీ నటుడు రాజ్‌తరుణ్ ఇంటి వద్ద హైడ్రామా



కోకాపేటలోని లావణ్య నివాసం ఉంటున్న ఇంటి ముందు రాజ్ తరుణ్ తల్లిదండ్రులు

మణికొండ, ఏప్రిల్ 16 : ప్రముఖ సినీ నటుడు రాజ్ తరుణ, లావణ్య వివాద వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. నార్సింగి మున్సిపాలిటీ కోకాపేటలో తన కుమారుడు రాజ్ తరుణ్ కొనుగోలు చేసిన ఇంటిలో తాము ఉంటామంటూ బుధవారం ఆయన తల్లిదండ్రులు బసవరాజు, రాజేశ్వరిలు చేరుకున్నారు. అప్పటికే ఆ ఇంట్లో లావణ్య ఉంటున్న ఇంటికి రావద్దు అంటూ డోర్ మూయడంతో వారు ఇంటి ముందు ఆందోళన దిగారు. ఈ క్రమంలో స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఇంట్లోకి వచ్చి తనను బలవంతంగా బయటకు నెట్టివేయాలని కుట్రలో భాగంగానే రాజ్ తరుణ్ తల్లిదండ్రులు ఇంట్లో ఉంటామని చెప్తున్నారంటూ లావణ్య ఆరోపిస్తున్నారు. మా ఇద్దరి మధ్య వ్యవహారం ఇంకా కోర్టులో కొనసాగుతుందని అప్పటివరకు తాను ఎట్టి పరిస్థితుల్లో ఇంట్లో నుంచి బయటకు వెళ్ళనని లావణ్య అంటున్నారు. కానీ తన కుమారుడు కొనుగోలు చేసిన ఈ ఇంటిలో తాము ఒక రూమ్ లో ఉంటామంటూ రాజ్ తరుణ్ తల్లిదండ్రులు పట్టుబట్టారు. ఇంతటితో ఆగకుండా రాజ్ తరుణ్ తల్లిదండ్రులతో వచ్చిన కొంతమంది వ్యక్తులు సీసీ కెమెరాలను ధ్వంసం చేయడంతో ఆందోళన చోటుచేసుకుంది. తన ఇంట్లోకి మంచి బయటకు గెంటివేలన్న కుట్రలో భాగంగానే రాజ్ తరుణ్ తల్లిదండ్రులు తన ఇంట్లో ఉండేందుకు వస్తున్నారని ఆమె పోలీసుల ముందు వాపోయింది. తనకు ఎలాగైనా న్యాయం చేయాలంటూ పోలీసులను కోరింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపడుతున్నామని ఇన్‌స్పెక్టర్ హరికృష్ణ రెడ్డి తెలిపారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న రంగారెడ్డి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ దశరథ్

## మత్తు పదార్థాల అమ్మకాలపై నిఘా తప్పనిసరి

### రంగారెడ్డి జిల్లా డిప్యూటీ కమిషనర్ అధికారులకు ఆదేశాలు

సిటీబ్యూరో, ఏప్రిల్ 16 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌తో పాటు రంగారెడ్డి జిల్లా పరిధిలో డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగంపై మరింత నిఘా పెంచి, మత్తు పదార్థాలను పూర్తిగా అరికట్టేందుకు అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ పి. దశరథ్ అధికారులను ఆదేశించారు. బుధవారం నాంపల్లిలోని ఆబ్కారీ భవన్‌లో ఎక్సైజ్ నేరాలపై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో డీసీ దశరథ్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ కూడా నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్ కనిపించినా అధికారులు కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రధానంగా రంగారెడ్డి డివిజన్‌లో డ్రగ్స్, గంజాయి అమ్మకాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎక్సైజ్ సూపరింటెండెంట్‌లను ఆదేశించారు. వీటికి తోడు ఎప్పటికప్పుడు నాన్ డ్యూటీ పైడ్ లిక్కర్ వినియోగం జరిగే ఫామ్ హౌస్, రిసార్టులు, క్లబ్బుల తదితర వాటిపై ప్రత్యేక నిఘా పెట్టి, దాడులు జరుపుతూ అక్రమ మద్యాన్ని అరికట్టాలని ఆయన అధికారులకు సూచించారు. నమోదు చేసినటువంటి కేసుల్లో వెంటనే చార్జ్‌షీట్లు వేసి, నిందితులకు కఠిన శిక్ష పడేలా దర్యాప్తు జరపాలని, ఆబ్కారీ నేరాల్లో పట్టుబడిన వాహనాలను వెంటవెంటనే వేలం వేయడంతో పాటు నిందితుల వద్ద నుంచి పట్టుకున్న మత్తు పదార్థాలను సైతం సంబంధిత అధికారుల ఆదేశాలతో వెంటనే దహనం చేయాలని డీసీ దశరథ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ ఆర్ కిషన్, శంషాబాద్, సరూర్‌నగర్, మేడ్చల్, మల్కాజిగిరి, వికారాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్లు కృష్ణప్రియ, ఉజ్వలారెడ్డి, కే నవీన్, ఫయాజుద్దీన్, విజయ్ భాస్కర్ గౌడ్ లతో పాటు ఎస్‌టీఎఫ్ బృందాలు, ఎస్‌హెచ్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**PEST CONTROL**

★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227.
NT-330722

**GOLD FINANCE**

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-329239

**OLD AGE HOME**

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296.
NT-336465

**TOURS & TRAVELS**

★మహాదేవ టూర్స్: కాశీ యాత్ర: 2 జూన్, 10 డే, Ac స్లీపర్ బస్ రూ. 20,000/-; రామేశ్వరం యాత్ర: 16 జూన్, 20 డే, 13 రో, Ac స్లీపర్ బస్ రూ. 18,500/- @ 9676637578.
NT-329241

**PLOT FOR SALE**

★టూరిజం హబ్! యాదాద్రి జిల్లా, ఆలేరు, కొలనుపాకలో ప్రీమియం ఓపెన్ ప్లాట్స్ అతి తక్కువ ధరలకే కలవు. EMI Option కూడ కలదు. 9550909151.
NT-331084

★అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే AIIMS హాస్పిటల్, బీబీనగర్ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో HMDA Approved మరియు Farm Plots కలవు. Ph: 9885877877.
NT-330671

శ్రీ సమ్మక్క సారక్క జ్యోతిష్యాలయం
కుటుంబ సమస్యలు, ఆరోగ్య సమస్యలు, ప్రమోషన్, ట్రాన్స్‌ఫర్, లాభనష్టాలు, కోర్టుకేసులు, భార్యాభర్తల మధ్య కలహాలు, కనుదృష్టి, చెడుదోషాలు, ఇంతేకాక ఎటువంటి సమస్యలకైనా మా వద్ద పరిష్కారం చేయబడును మరియు మీ పేరు, ముఖ్యసమయాలు చేసి జ్యోతిష్యము చెప్పబడును.
We will help you with the solutions If any kind of problems
ASTROLOGY POOJARI
9948523309

**PLOT FOR SALE**

★*గజం: 2,499/- రూ.కే విజయవాడ హైవే* నార్కట్‌పల్లి దగ్గర అద్భుతమైన ఫామ్‌ల్యాండ్ వెంచర్‌లో 1210 గజాల ప్లాట్లు కలవు. సంప్ర: 6300892319.
NT-336413

★శ్రీశైలం హైవే "Fourth City Future City"కి దగ్గర కడ్తాల్ టౌన్‌లో DTCP అప్రూవ్డ్‌తో 167 & 183 గ॥ ఓపెన్ ప్లాట్స్ కలవు. బ్యాంక్ లోన్ సౌకర్యం, స్పాట్ రిజి॥, సైట్ విజిట్ కోసం సంప్ర: 8179721155.
NT-330878

**HMDA PLOTS**

★HMDA, RERA అప్రూవ్డ్ ORR Exit No. 10, బండరావిరాల (తారామతిపేట్) 100 Ft. Road Facingలో Premium Villa Plots, స్పాట్ రిజి॥, బ్యాంక్ లోన్స్. 8464919899.
NT-336402

**WANTED**

★ప్రముఖ కంపెనీలో పని చేయుటకు "సేల్స్ మేనేజర్లు" మరియు "Accountants" (అకౌంటెంట్లు) కావలెను. Qualification: Degree / MBA, Salary: 20,000 + Incentives + Petrol Allowance. Contact: 8096403602.
NT-330861

★ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టెలికాలర్స్, డోర్ 2 డోర్ యువతీ/యువకులు కావలెను. జీతం: 25 వేలు. ఫోన్: 7670867600.
NT-325301

**CHANGE OF NAME**

★I, KOLIMI CHANDRA SHEKHAR, S/o. K Venkat Ram Reddy, Hindu, H.No. 8-6-998, Flat No. 616, 6th Floor, HSR Sri Ramachandra Manore, Hasthinapuram East, Rangareddy District-500 070. Changed My Name as KOLIMI CHANDRA SHEKHAR REDDY.
NT-336425

క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**

★I, PATI SUREKHA, W/o. Devarampally Dayakar Reddy, R/o. H.No. 3-12, Manikyammaguda (Vi.), Maheshwaram (Mdl.), VTC: Kalwakole, Ranga Reddy Dist-509 325, Telangana, has Changed My Name as DEVARAMPALLY SUREKHA REDDY for all Records purpose.
NT-00350

★I, MANJU DEVI, W/o. Rudra Bahadur Chetry, R/o. Plot No.102, Teachers Colony, Trimulgherry, Secunderabad-500 015, TG., have Changed My Name from MANJU DEVI (As per My Passport) to MANJU DAHAL (As per My Aadhar), vide Affidavit Dt. 16-04-2025 duly signed by P.Raveendranath, Adv & Notary.
NT-336470

★I, BALRAJ NUNE, S/o. N.Komaraiah, Residing at Flat No. 223, Alekhya Villa Apartments, Punjagutta Officers Colony, Punjagutta, Hyderabad, Telangana, hereby declare that My Daughter's Name is currently Recorded in the Records of the Council for the Indian School Certificate Examinations, New Delhi, as N MEDHA, D/o. Balraj Nune. Her actual and correct Name is MEDHA NUNE, D/o. Balraj Nune. Henceforth, the Name MEDHA NUNE, D/o. Balraj Nune shall be considered as the correct Name in all present and future Records.
NT-341805

★I, TIRUMALAREDDY MARY MANJULA, W/o. Tirumala Reddy Sudhakar Reddy, hereby inform that in My Passport bearing No: W9718522 My Father Name, Mother Name and Husband Name wrongly mentioned as THUMA RAIMAN REDDY, THUNA JECINTHA and TIRUMALA REEDY SUDHAKAR REDDY, the correct Names are respectively THUMMA RAIMAN REDDY (Father), THUMMA JESINTHA (Mother) and TIRUMALA REDDY SUDHAKAR REDDY (Husband).
NT-341805

★I, TIRUMALAREDDY SUDHAKAR REDDY, S/o. Tirumala Reddy Kaspa Reddy, hereby inform that in My Passport bearing No: W9718523 My Wife Name wrongly mentioned as TIRUMALAREEDY MARY MANJULA, the correct Name is TIRUMALAREDDY MARY MANJULA.
NT-341805

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- ప్రతి అదనపు లైనుకు రూ.75/-
Cell: 9848077857
: 9182777805 | : 9182777209 | : 9182777126
ECIL: 9182777125 | L.B.నగర్: 9182777808 | : 9182777204 | : 9182777205